RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పంబిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 101 పేజీలు - 06 వెల - 02/- బుధవారం 05 మార్చి 2025



## రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్

**అక్షర వేదం/న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో వివరాలు 2లో

## పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

- పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ
- వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని



**అక్షర వేదం/జామ్‌నగర్,మార్చ్ 04:** పులి పిల్లల తో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరా ఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబం ధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి వివరాలు 2లో



## సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. బుధవారం సౌతాఫ్రికా న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే సెమీ ఫైనల్ విజేతతో భారత్ ఫైనల్లో తలపడుతుంది. తుది పోరు ఆదివారం జరుగుతుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. తర్వాత లక్షఛేదనకు దిగిన టీమిండియా 48.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. మహ్మద్ షమి, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌లు భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. **ఆదుకున్న కోహ్లి, శ్రేయస్..** ఊరిస్తున్న లక్షంతో బ్యాటింగ్ వివరాలు 2లో



## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

- నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి4:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని వివరాలు 2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సిసి కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత..5 నిముషాల వరకు అనుమతి



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా వివరాలు 2లో

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు.....

- అయిదవ రౌండ్ వరకు ఫలితాలు...
- అంజిరెడ్డి (బీజేపీ) - 38,553
- నరేందర్ రెడ్డి (INC) - 31,411
- ప్రసన్న హరికృష్ణ (BSP) - 26,300
- అయిదవ రౌండ్ పూర్తి అయ్యే వరకు 7,142

-ఓట్ల ముందంజలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి....




## బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

- ఆదిలాబాద్‌లోని సీసీసీని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం
- నమ్మి ఓట్టేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి
- కార్మికుల ఆవేదన, ఆర్థనాదాలు విపిపించడం లేదా : మాజీ మంత్రి కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలా బాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక వివరాలు 2లో



## రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

- సీఎం సన్నిహితుడు వేంనరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ చేయటానికి ప్రయత్నాలు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా వివరాలు 2లో

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

- బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు
- రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం



**అక్షర వేదం/న్యూఢిల్లీ, 04:** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయ కుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలు 2లో

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.

## స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎందుకు సమాధానాలు ఇవ్వలేదని స్పీకర్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(10) ప్రకారం.. రాతపూర్వ సమాధానాలు టేబుల్‌పై ఉంచాలని గుర్తు చేశారు. గత అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం రాలేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ ప్రయోజనాల కోసం సభలో ప్రశ్నలు అడగడం, సకాలంలో సమాధానాలు పొందడం సభ్యుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని స్పీకర్‌ను హరీశ్‌రావు కోరారు.

## ఎస్ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

### - సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పునరుద్దరణ

**అక్షర వేదం/నాగర్ కర్నూల్,మార్చి4:** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాంకేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచేస్తుండటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి. 200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మంది జాడ గుర్తించలేకపోయారు. 6 వేల క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

## మామునూర్ ఎయిర్‌పోర్ట్.. అధికారులను అడ్డుకున్న రైతులు

**అక్షర వేదం/వరంగల్,మార్చి4:** మామునూర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటివరకూ ఎయిర్ పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న భూమితో పాటు.. మరింత భూమిని సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అయితే.. అధికారులు చేపట్టిన భూసేకరణని రైతులు అడ్డుకున్నారు. నక్కలపల్లి, గుంటురుపల్లి, నల్లకుంట, గాడిపెల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు నిరసనకు దిగారు. 'జై జవాన్.. జై కిసాన్' అంటూ 200 రైతులు ఆందోళన చేపట్టారు. సర్వేను ఆపేసి వెళ్లిపోవాలి అంటూ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహషీల్దార్ నాగేశ్వర్ రావుతో సహా రెవెన్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. మార్కెట్ ధరకి తగినట్టు పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని.. తమ ఊరికి వచ్చే రోడ్డుకి ప్రత్యమ్నాయం చూపించాలని వాళ్లు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ మోహరించారు. ఇక్కడ ధర్నాకు అనుమతి లేదని.. ఆందోళన విరమించాలని రైతులకు సూచించారు. అయినా రైతులు ఆందోళన విరమించలేదు.

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

(మొదటి పేజీ తరువాయి)

విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకురాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

# రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సీడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు. ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.


# టీచర్ ఎమ్మెల్సీలుగా శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్యల గెలుపు

### బిజెపి ఖాతాలో ఒక్కసీటు పడడంతో పార్టీలో జోష్



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తుది ఫలితం రావడానికి అర్థరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపుతోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. పోలింగ్ పూర్తైన తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుస్తారని చాలామంది అంచనా వేశారు. బ్యాలెట్ బాక్కులు తెరిచిచూస్తే మాత్రం ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి పడినట్లు తెలుస్తోంది. కరీంనగర్‌లో ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారికి విజయవకాశాలు ఎక్కువుగా ఉండే ఛాన్స్ ఉంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి ప్రసన్న హరికృష్ణ మూడోస్థానంలో ఉంటే.. ఆయన ఎలిమినేషన్ ద్వారానే విజేత తేలే అవకాశం ఉంటుంది. అలా కాకుండా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరైనా రెండు, మూడు స్థానాల్లో ఉంటే మూడో స్థానంలో ఉన్న అభ్యర్థి ఎలిమినేషన్ ద్వారా విజేత తేలే అవకాశం ఉంటుంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంటుందని భావించారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి గణనీయంగా ఓట్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ మూడో స్థానంలో ఉండవచ్చనే అంచనాలు వెలువడ్డాయి. కానీ ఎవరూ ఊహించని విధంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీఉందని ఈ ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరైనా గలియే అవకాశాలు ఉన్నట్లు తెలిస్తోంది.

# 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి4:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 6వ తేదీన జరుగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనున్నట్టుగా సమాచారం. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమి షన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలి, బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలా అన్న విషయంపై ఈ కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఎపితో ఉన్న నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయా పథకాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టుగా సమాచారం.

# సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ మరోసారి నిరాశ పరిచాడు. గిల్8 పరుగుల మాత్రమే చేసి ఔటయ్యాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 28 పరుగులు చేశాడు. దీంతో భారత్ 43 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్‌లు తమపై వేసుకున్నారు. ఇద్దరు ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. భారీ షాట్ల జోలికి వెళ్లకుండా సింగిల్స్‌తో స్కోరును నడిపించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ 45 పరుగులు చేసి ఔటయ్యాడు. తర్వాత వచ్చిన అక్షర్ పటేల్ కూడా కోహ్లికి సహకారం అందించాడు. అక్షర్ 27 పరుగులు చేశాడు. మరోవైపు అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లి 98 బంతుల్లో ఐదు ఫోర్లతో 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలుపు బాటలో నడిపించారు. రాహుల్ రెండు ఫోర్లు, 2 సిక్సర్లతో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. చెలరేగిఆడిన హార్దిక్ 3 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 28 పరుగులు సాధించాడు. దీంతో భారత్ మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో భారత బౌలర్లు సఫలమయ్యారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన స్టీవ్ స్మిత్ 73 పరుగులు చేశాడు. అలెక్స్ కెరీ 61 పరుగులతో తనవంతు పాత్ర పోషించాడు. ట్రావిస్ హెడ్ 39 పరుగుల చేశాడు. మిగతావారు నిరాశ పరిచారు. భారత బౌలర్లలో షమి మూడు, జడేజా, వరుణ్ రెండేసి వికెట్లను పడగొట్టారు.

# బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మానద న్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభు త్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంత వరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో 'ఓటుకు నోటు' కేసు సంచలనం సృష్టించింది. అప్పుడు రేవంత్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడం జరిగిందనే ఆరోపణలతో కేసు నమోదైంది. ఆ ఘటనలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయంగా వెనుకబడ్డారు. అయితే, రాజకీయ సమీకరణాలు మారిన తర్వాత రేవంత్ కాంగ్రెస్‌లో చేరగా, వేం నరేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడిచారు. అప్పటి నుంచి వేం నరేందర్ రెడ్డి – రేవంత్ రెడ్డికి నీడలా ఉండి ఆయన్ని అనుసరించారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో కాంగ్రెస్ లో చేరిన రేవంత్ వేంటే వేం కూడా చేరారు. అప్పటి నుండి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పుడు ముఖ్యమంత్రి ఈ కాలంలో మొత్తం రేవంత్ వేంటే నీడై నడిచారు వేం నరేందర్ రెడ్డి. కనీసం ఎమ్మెల్యే టిక్కెట్ కూడా అడగకుండా ఎన్నికలను దగ్గరుండి రేవంత్ యాక్షన్‌ను ప్లాన్ చేశారు. ఇక ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిపికేషన్ రావడంతో ఇప్పుడు అందరి చూపు వేం వైపు మళ్లింది. అయితే తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎసకు వెళ్లే అవకాశముండగా, నాలుగింట్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేయనుంది. దీంతో ఇప్పుడు స్నేహం కోసం అనే మాట మళ్లీ వినిపిస్తుంది. 5 ఎమ్మెల్సీలలో నాలుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి రానున్నాయి. దీంతో ఇప్పుడు ఒక ఎమ్మెల్సీని వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడం పక్కా అనే ప్రచారం జరుగుతుంది. వేం నరేందర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి పెద్దల సభకు పంపడం ఖాయంగా కనిపిస్తోంది.

# పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వం తారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసు పత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌక ర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడి సిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ గ్రి÷నైరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపె ద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రా ణులను సంరక్షిస్తు న్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.



## ఎన్టీఆర్ వారియర్స్ సీజన్ 2

**అక్షర వేదం,హైదరాబాద్:** ఇందిరా పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ వారియర్స్ సీజన్ 2 పేరిట టోర్నమెంట్ నిర్వహించారు. ఠాకూర్ సుమన్ సింగ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 8 2024 నుండి మార్చ్ 04 2025 వరకు జరిగిన టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొన్నాయి. దీనిలో గ్రాండ్ ఫినాలే ఫైర్ అండ్ బ్లడ్ వర్సెస్ బాకారం 11 స్టార్స్ పోటీ పడగా ఛాంపియన్స్ గా ఫైర్ అండ్ బ్లడ్ నిలిచింది. ఉత్తమ బ్యాట్స్మెన్ నర్సి ముదిరాజ్, ఉత్తమ బౌలర్ ఎంవిపి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సుమన్ సింగ్, ఎమర్జింగ్ ప్లేయర్ సాయికిరణ్ (కన్న) నిలిచారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెర్క్యురి వర్క్ అండ్ ప్లే ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో రాయి జోసెఫ్, డాక్టర్ భాటియా హాజరై విజేతలకు మెమోటోస్ కప్స్ అందజేసి మాట్లాడారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విజేతగా ఫైర్ అండ్ బ్లడ్ నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఇతర జట్టులు క్రీడాకారులు కూడా ఆటపై మరింత నైపుణ్యత పెంచుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ వారియర్స్ కు సహాయ సహకారాలు అందజేసిన స్పాన్సర్స్కు విజేతలకు అన్ని జట్లకు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ...

**- జిల్లా సంక్షేమ అధికారి నరేష్**



**అక్షర వేదం/జగిత్యాల జిల్లా ప్రతినిధి (మార్చి 4):** బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి, ధర్మపురి మండలంలోని నేరెళ్ల , ధర్మపురి లోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం డి డబ్ల్యు ఓ నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు హాజరు శాతం మరియు ఆన్లైన్లో పిల్లల హాజరును తనిఖీ చేశారు. అనంతరం డి డబ్ల్యూ ఓ నరేష్ మాట్లాడుతూ ఆన్లైన్ హాజరు ప్రకారం పిల్లలు కచ్చితంగా ఉండాలని టీచర్లకు సూచించడం జరిగింది. అంగన్వాడి యొక్క సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిల్లల యొక్క ఎత్తు బరువులు ప్రతినెల తీసి వారి యొక్క పోషణ స్థితిని తల్లిదండ్రులకి వివరించాలని తెలిపారు. ఈ తనికలలో ఐసిడిఎస్ సిడిపిఓ బి వాణిశ్రీ , సూపర్వైజర్లు శైలజ నీలిమ, కుసుమ లు , అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## నాచారంలో వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, నాచారం, 04:** నాచారం బాబా నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ మరియు అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జియంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో %EE% నాగేందర్ %DE% బాలకృష్ణ %AE% కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ జలమండలి మేనేజర్ సిరాజ్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు

- రాచకొండ సీపీ సుధీర్ బాబు
- అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారు





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, ఫిబ్రవరి 04:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల రాచకొండ పోలీసు మహిళా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారత ఉపఖండంలో ఉన్న గొప్ప విషయం అని, మన దేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మారుపేర్ల సమస్య కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి04:** సింగరేణిలో మారుపేర్ల సమస్యతో కారుణ్య నియామకం కింద రావలసిన ఉద్యోగాలను యాజమాన్యం ఇవ్వకుండా కార్మికులను ముప్పు తిప్పలు పెడుతుందని కార్మికుల పిల్లలు మంగళవారం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా గౌరవమని, ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లానని, అతి త్వరలోనే మీకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఎవరు కూడా బాధపడ వద్దని, మన ప్రభుత్వంచే, ఖచ్చితంగా మీకు ఉద్యోగాలు ఇప్పించడం నా బాధ్యత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి వెనుకాడేది లేదన్నారు. 30 సంవత్సరాలు కార్మికుడు పనిచేసినప్పుడు లేని మారుపేరు ఇప్పుడెక్కడిది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా సింగరేణి సిఎండి బలరాం తో ఈ విషయంపై మాట్లాడారన్నారు. త్వరలోనే మీ సమస్య పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన చిన్నారులకు అండగా విహెచ్ఆర్

**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి04:** రామగుండం కార్పోరేషన్ 33వ డివిజన్ పరిధిలో నివాసముండే తోటపల్లి రాజ్ కుమార్, స్వప్న దంపతులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి పిల్లలు నలుగురు దిక్కులేని వారయ్యారు. అయితే స్థానికులు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ చిన్నారుల దీనస్థితి చూసి, వారికి ఏదైనా సాయాన్ని అందించాల్సిందిగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డిని కోరారు. అనాధలుగా మారిన చిన్నారుల దయనీయ పరిస్థితిని చూసి వెంటనే వారికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించాల్సిందిగా హరీష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ఆదేశించారు. వారి ఆదేశం మేరకు మంగళవారం ఫౌండేషన్ సభ్యులు చిన్నారులకు ఆ మొత్తాన్ని అందించారు. అమెరికా నుండి హరీష్ రెడ్డి స్పందిస్తూ.. తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారులకు, భవిష్యత్తులో అండగా నిలుస్తామని, భవిష్యత్తులో వారు మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థితికి వెళ్లాలని అలాగే వారికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల మరణంతో అనాధలుగా మారిన ఆ చిన్నారుల పరిస్థితి చూసి చలించి ఇంతటి సాయాన్ని అందించిన హరీష్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, 33వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 04:** ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా లక్ష్మీ నగర్ వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గోదావరిఖని లక్ష్మీ నగర్ వ్యాపార కేంద్రంలో 29.5కోట్ల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, వాటర్ లైన్ పనులు జరుగుతుండగా మంగళవారం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పరిశీలించారు. అభివృద్ధి పనుల వల్ల ఈ ప్రాంత ప్రజలు కొంత ఇబ్బంది పడ్డ పూర్తిస్థాయిలో రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి 30 నుండి 40 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు నడుస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. సుమారు 6, 7 నెలల నుండి పనులు మొదలైన తర్వాత అన్ని ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ విషయంలో పర్యటిస్తూ చిన్న పనుల నుండి మొదలు పెట్టుకున్నట్లయితే పెద్ద స్థాయిలో ఉన్న పనులను కూడా భవిష్యత్ తరాల కోసం ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. రోడ్లను లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు ఎవరైనా కానీ ఇతర పనుల కోసం రోడ్లను పగలగొట్టే ప్రయత్నం చేస్తే మున్సిపల్ అధికారులు ఐదు లక్షల రూపాయలు జరిమానా వేస్తామని, ఈ రోడ్లను కాపాడుకునే బాధ్యత మీ అందరి పైన ఉందని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.

## ఖనిలో బిజెపి శ్రేణుల ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు..!



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 04:** ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–మెదక్–నిజామాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ మద్దతుతో పోటీ చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ఘన విజయం సాధించడంతో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయ మిత్రులు, అభిమానులు పాల్గొని స్వీట్స్ పంపిణీ చేస్తూ, బాణాసంచా పేల్చి ఆనందోత్సాహంతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ఉపాధ్యాయ మిత్రులు చూపించిన ఆత్మీయతకు, బీజేపీ అభ్యర్థికి అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్క కొమురయ్య విజయం ఉపాధ్యాయ సమాజం ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ విశ్వాస్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, కోడూరు రమేష్, మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు తోట కుమారస్వామి, తడగొండ నర్సయ్య, అందే రాజ్ కుమార్ చారి, పెండ్యం సత్యనారాయణ, మామిడి వీరేశం, జనగామ శివరాం, పంగ రవి, బాషబోయిన వాసు బియ్యల మహేందర్, మాదారబోయిన రాకేష్, ఇరుగురాల శివకుమార్, కన్నూరి భాస్కర్, జక్కన్న బాలు, మెరుగు శ్రీనివాస్, ఆకాష్ గౌడ్, అయిత పవన్, ప్రవీణ్, గంగరాజు, హర్ష గుండెబోయిన సతీష్, కందుల సంతోష్, కందుల పుష్పలత, పద్మ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై దాడులను నివారించండి...

**- రాష్ట్ర ఎస్సీ కమిషన్ కోరిన సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి04:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ లను హైదరాబాద్ లో మంగళవారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. సింగరేణిలో ఎస్సీ ఎస్టీ కార్మికులపై కొనసాగుతున్న వివక్ష, దాడుల విషయంపై కమిషన్ కు వివరించారు. ఇటీవల జిడికే 11ఇంక్లైన్ లో షార్ట్ ఫైరర్ గా పనిచేస్తున్న అజయ్ కుమార్ పై తోటి సూపర్వైజర్ శ్రీనివాస్ చేసిన భౌతిక దాడి, కులవివక్షతతో దుర్భాషలాడిన దుర్ఘటనపై కమిషన్ కు ఫిర్యాదు చేశారు. బాధితునికి న్యాయం చేయాలని కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు పులిమోహన్, అధ్యక్షులు యాట ఓదెలు, ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆరెపల్లి రామచందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దామెర ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## పద్మశాలి మహాసభలు విజయవంతం చేయండి..

**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 04:** గోదావరిఖని మార్కండేయ శివాలయంలో మంగళవారం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాయమల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ బూర్ల లక్ష్మినారాయణ ప్రతినిధులు పాల్గొని మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, ఈనెల 9న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ సభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెటి రాజేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చందు పెగడ, పోపా అధ్యక్షులు వద్దేపల్లి దినేష్, మూర్తి, సిరిపురం నరసయ్య, గుండెటి శంకర్, అన్నల్ దాస్ శ్రీనివాస్, బొద్దుల వేణు, కన్నం ప్రభాకర్, రాజేష్, దాసరి శ్రీనివాస్, బండారి స్రవంతి, తౌటం శాంతి, చింతల రాజేందర్, నాగేశ్వర రావు, సోడాల శ్రీను, బొడ్డుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు: డిఎంహెచ్ఓ



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 04: పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. మంగళవారం గోదావరిఖని లోని లోటస్ స్కానింగ్ సెంటర్, విజయ పర్టిలిటీ ఆసుపత్రి స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, గర్భాధారణ, పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు తీరులో భాగంగా రాష్ట్రమంతటా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కూడా ప్రత్యేక బృందాలతో తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ వాణిశ్రీ, జి జి హెచ్ గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్-25'కి ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ఎంపిక

**● తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ వెల్లడి**



హైదరాబాద్, మార్చి 04 (అక్షర వేదం) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ సాహిత్యవేత్త, సీనియర్ ప్రొ.వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ను ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే అవార్డు 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్-2025'ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అడ్జస్ట్రేషన్ ట్రిబ్యునల్ కోర్టు ఛైర్మన్ జస్టిస్ వామన్ రావు దేశ్పాండే, అమెరికా దేశ చికాగో స్టేట్, అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ ఛైర్మన్ ఫరూక్ అలీ ఖాన్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఇట్టా ఉదయశ్రీ తదితరులు పాల్గొని ఈనెల 7వ తేదీన యూనివర్సిటీలో ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు. ప్రొ.సూర్యా ధనంజయ్ ప్రముఖ విద్యావేత్త, ఓయూలో తెలుగు శాఖ అధిపతిగా, ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ గా మరెన్నో పదవులను అలంకరించడమే కాకుండా బాధ్యతగా నిర్వర్తించారు. వీరనారి చాకలి అయిలమ్మ మహిళ విశ్వవిద్యాలయానికి తొలి వైస్ ఛాన్సలర్ గా చరిత్ర సృష్టించారు. ఆమె ప్రముఖ సృజనాత్మక రచయిత్రి కూడా, విద్యా, సాహిత్య రంగాలలో ఆమె సాధించిన నైపుణ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఓయూలో తెలుగు శాఖలో ప్రొఫెసర్ గా నియమితులైన మొదటి గిరిజన మహిళ, ఈ స్థాయికి ఎదిగిన మొదటి మహిళా గిరిజన విద్యావేత్తగా ఆమె ఉన్నత విద్యా బోధన, తెలుగు సాహిత్యంలో పరిశోధనలో దాదాపు 26 సం.ల అనుభవం ఉంది. ఓయూలో తెలుగు శాఖలో ఎంఏ, ఎంఫిల్, పిహెచ్డి పట్టా పొందారు. 1999లో ఓయూలో తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. ఆ తర్వాత వెనుకకు తిరిగి చూడకుండా అంచెలంచెలుగా ఎదిగిన విదుషీమణి. బోధనలతో పాటు ఆమె యూసిజి నిధులతో పరిశోధన ప్రాజెక్టులు చేశారు. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. నూరు కంటే ఎక్కువ వ్యాసాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిబిరాలను నిర్వహించారు. ఆమె సొంతంగా తొమ్మిది పుస్తకాలు రాశారు. పదకొండు పుస్తకాలను సంపాదకత్వం వహించారు. ఆమె పరిశోధకులకు మార్గ నిర్దేశం చేస్తున్నారు. ఆమె పర్యవేక్షణలో 22 మంది పీహెచ్డీ డిగ్రీలు పొందారు. మూడు పోస్ట్ డాక్టోరల్ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. దాదాపు 25 అవార్డులు అందుకున్నారు. ఆమె అమెరికన్ ఫోక్లోర్ సొసైటీ లో సభ్యులుగా ప్రశంసలు అందుకున్నారు. వారికీ ఈ పురస్కారం ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందని రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు.ద

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బిజెపి శ్రేణుల సంబరాలు...



అక్షరవేదం/సుల్తానాబాద్: ఉమ్మడి మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేంద్ర మోడీ న్యాయకత్వాన్ని బలపరుస్తూ... బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో పటాకులు కాల్చి,సీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి వచ్చిన,సందర్భముగా కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్,మెదక్,జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్క కొమురయ్యకి అభినందనలు తెలియజేస్తూ...ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపి పై ఉన్న అపారమైన విశ్వాసం,నమ్మకం మరింత బలపడింది.ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా,మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేక పోయాయి.317జీవో కోసం అచంచలమైన సంకల్పంతో లాఠీలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన ప్రతి బిజెపి తెలంగాణ కార్యకర్తకు ఈ విజయం అంకితం అన్నారు. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ కుటుంబానికి,నిత్యం శ్రమించిన బిజెపి పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం.ఈ విజయంతో పెద్దపల్లి అసెంబ్లీ,జిల్లాలో,మండలంలో,గ్రామాల్లో కాషాయ హావ మొదలైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ తరుపున పోటీ చేసి అధిక స్థానాలను గెలుచుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు,మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,సీనియర్ జిల్లా నాయకులు కడారీ అశోక్ రావు,సౌదరి మహేందర్ యాదవ్,కొమ్ము తిరుపతి యాదవ్,నాగుల మల్యాల తిరుపతి, వేగోలపు శ్రీనివాస్ గౌడ్,కామని రాజేంద్రప్రసాద్,లంక శెంకర్,కొల్లూరి కుమార్,ఇగురం రామస్వామి, ఎనగందుల సతీష్,గజభింకర్ పవన్,పల్లె తిరుపతి,శేకర్ మాస్టర్,భాగ్యలక్ష్మి,కొల్లూరి సంతోష్, కందునూరి కుమార్,బుర్ర సతీష్,వల్స సాయి కిరణ్,ఏళ్ళంకి రాజు,గుడ్ల వెంకటేష్,బూసరపు సంపత్, మహేష్ పటేల్,తోర్రికొండ సుధాకర్,వేముల శ్రీనివాస్,కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి,కోయ్యాడ శ్రీకాంత్, సాయి కుమార్,మనోహర్,ప్రశాంత్,ఈశ్వర్,రాజిరెడ్డి, శ్రీనివాస్ పటేల్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

**● హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్ ఐపీఎస్**



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (అక్షర వేదం) : తెలంగాణలో మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సీపీ శిఖా గోయల్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ మేరకు నెక్లెస్ రోడ్ లో యెల్లో రిబ్బన్ రన్ యొక్క రెండవఎడిషన్నుప్రారంభించారు. ఎండోమెట్రియోసిస్ పై అవగాహనను పెంపొందించడానికి ఏర్పాటు చేసిన రన్ లో 1500 మందికి పైగా పాల్గొన్నవారిని ఉద్దేశించి ఆమెమాట్లాడుతూ మహిళలు తమను ప్రభావితం చేసే సమస్యలను తెలుసుకొని వాటిపై స్వరం పెంచాలన్నారు. ఈసందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను, ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీమీ బింద్రాను అభినందించారు. బాలికలకు, మహిళలకు ఎండోమెట్రియోసిస్ పరిజ్ఞానంపై సాధికారత కల్పించే ఆరోగ్యకరమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీత రెడ్డి పేర్కొన్నారు. ఎల్లో రిబ్బన్ 10కె, 5 కె, 3%ఖ% పరుగులో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సర్టిఫికెట్లను డాక్టర్ వీమీ బింద్రా ప్రధానం చేశారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ: వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 04: పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తాటిపాముల రమేష్ తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు అందజేసారు. రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించడం, మెమరీ టెక్నిక్స్, టైమ్ మేనేజ్ మెంట్, పాజిటివ్ థింకింగ్ పై వ్యక్తిత్వవికాస నిపుణులు దేవి లక్ష్మీ నర్సయ్య, మేజిక్ రాజా, జావిద్ పాషా, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ గడమల్ల వరలక్ష్మి విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ముంజ రాజు గౌడ్, తాటిపాముల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

**● గర్భిణులకు, బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం**



అక్షర వేదం/బెల్లంపల్లి మార్చి 4 : జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా అప్రమత్తత మన ధ్యేయం సురక్షితమైన సమాజం మన లక్ష్యంతో భద్రత కల్పిస్తారని స్మరిస్తూ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ గుప్తదాత సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం,అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్, ఆర్.ఎం.పి పేరం రమేష్, ఆరెల్లి కుమార్, పోతరాజుల తిరుపతి, ఎండి యూసఫ్, ఎస్ డి.జిలాని, ఎస్.డి షహీన్, కాడపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ పట్టివేత...

**● ముగ్గురు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు..**



అక్షర వేదం/రామగుండం కమిషనరేట్: ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న 30 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి బోర్డ్ వద్ద, బెల్లంపల్లి నుండి నుండి తాండూరు వైపుగా వైపుగా ఆటో (TS15UE 2353 ) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను దుర్గం. శ్రీకాంత్, బుల్లి.చందు, కనుగుల తిరుపతి లను అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని, ఆటో ను స్వాధీనం చేసుకోగా తాండూర్ ఎస్ఐ విచారణ చేపట్టారు . మరో నిందితుడు గోవిందుల శ్రీనివాస్ పరారీలో ఉన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

అక్షర వేదం/మంథని: పెద్దపల్లి జిల్లాలో బుధవారం మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించ నున్నట్లు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థు లు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మందిలో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర వుతార న్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడి యట్ నోడల్అధికారికల్పనమంగళవారంఒకప్రకటనలో తెలిపారు.

# మల్క కొమురయ్య విజయం పట్ల హర్షం వ్యక్తం

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 04: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీ ఈటల రాజేందర్. అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమరయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు. తెలిపారు ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం మా ప్రయత్నం కొనసాగిస్తాం. అని ఈటల రాజేందర్ అన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లీకై నీరు వృధా... పట్టించుకోని అధికారులు..



అక్షరవేదం/పెద్దపల్లి: వేసవి కాలంలో త్రాగునీరు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే..పెద్దపల్లి పట్టణంలోని 30 వార్డ్ మొగల్ పూరలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకైంది.ప్రతి రోజు నీరు వృధాగా పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని,వార్డ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీరు వృథా అవుతున్న త్రాగునీటి పై అధికారులు దృష్టి పెట్టడంలో కరువయ్యారని ఆరోపిస్తున్నారు.త్రాగునీరు పై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని,పైప్ లీకేజ్ మరమ్మతులు చేపించి త్రాగునీరు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం...

అక్షరవేదం/పెద్దపల్లి: శనివారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ వద్ద అచేతన స్థితిలో ఉన్న సుమారు (50-55) వయస్సుగల ఇట్టి మగ వ్యక్తిని 108 అంబులెన్స్ సిబ్బంది పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగ,చికిత్స పొందుతూ మంగళవారం చనిపోవడం జరిగినది.ప్రస్తుతం ఇట్టి గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో బద్రపరచనైనది.ఆనవాల్లు చామన ఛాయ వర్ణం,తల వెంట్రుకలు,గడ్డం తెలుపు,నీలి రంగు ఫుల్ టీషర్ట్,ఆకుపచ్చ లుంగీ ధరించి యున్నాడు.ఈ వ్యక్తి వివరాలు తెలిసిన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించ గలరు. ఎస్ఐ-పెద్దపల్లి: 8712656506, 8712656507





## మహిళలకు ఆటల పోటీలు

**అక్షరవేదం/రామగిరి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ సభ్యులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించిన వివిధ ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు 8న స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహిం చనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి,నిర్వాహకులు సుధాకర్,నాగరాజు,లేడీస్ క్లబ్ సభ్యులు హరిణి,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంసీహెచ్‌లో అందుబాటులోకి రానున్న మెకనైజ్డ్? లాండ్రీ సేవలు



**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖాన ఆవరణలోని మదర్ అండ్ చైల్డ్??హెల్త్ కేర్ సెంటర్‌లో త్వరలోనే మెకనైజ్డ్? లాండ్రీ మిషన్స్?సేవలు అందుబాటులోకి రానున్నట్లు పెద్దపల్లి డీసీహెచ్ఎస్ కొండ శ్రీధర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా అభివృద్ధి ప్రత్యేక నిధులతో జిల్లా దవాఖానలోని రోగులకు స్వచ్ఛమైన సేవలను అందించడంలో భాగంగా మెకనైజ్డ్? లాండ్రీ మిషన్స్??ను బిగించినట్లు తెలిపారు. ఈ సేవలకు గాను ప్రత్యేకంగా రూ. 5లక్షల వ్యయంతో షెడ్డును నిర్మించామన్నారు. ఈ సేవల ద్వారా రోగులకు సంబంధించిన బెడ్ షీట్స్,ఆపరేషన్ థియేటర్‌కు సంబంధించిన బట్టలు ఉతకడం,ఇస్త్రీ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఏ రోజు వాడిన బట్టలను ఈ మిషన్స్??లో వేయడం వల్ల మరునాడు శుభ్రంగా ఉపయోగించే విధంగా ఉతికి,ఇస్త్రీ చేసి ఇస్తుందన్నారు. త్వరలోనే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా ఈ సేలను జిల్లా దవాఖానలో ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు.

## భూ నిర్వాసితులు తప్పకుండా హాజరు...

**అక్షర వేదం/కాటారం:** రేపు చిన్న కాళేశ్వరం కాలువ సర్వే గురించి ఆ ప్రాంతంలో భూములను సర్వే చేయడం జరుగుతుంది. కాబట్టి ఆ ఏరియాలో భూములున్న వారు తప్పకుండా ఉండవల్సిందిగ అదికారులు తెలియజేశారు. చిన్న కాళేశ్వరం కాలువలో పోయినటువంటి భూమిలో జెండాలు పాతడం జరుగుతోంది. కావున భూమి రైతులు అందుబాటులో ఉండవలెను అని సంబంధిత అదికారులు తెలియజేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం: నిందితుడికి 20 ఏళ్ల జైలు, 25 వేల జరిమానా

**అక్షర వేదం/మహాముత్తారం, మార్చి 4:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహాముత్తారం మండలం, కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య (46) 2019లో ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసులో అప్పటి అడవి ముత్తారం ఎస్సై బి. రాము కేసు నమోదు చేయగా, కాటారం సీఐ కె. శివప్రసాద్ నిందితుడిని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత సీఐ బి. హథిరాం, అప్పటి కాటారం డీఎస్పీ (ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి) బి. కిషన్ సాక్షులను విచారించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కేసు విచారణలో అట్టెం మల్లయ్య నేరం రుజువు కావడంతో భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి. నారా యణబాబు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, 25 వేల రూ. ల జరిమానా విధించారు. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి. వెంకన్న, కోర్టు కానిస్టేబుల్ కె. రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన అధికారులను ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.



# హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్

- 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ
- సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి
- సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి
- మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్





**అక్షర వేదం/హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు.

# ప్రభుత్వ శాఖల సమన్వయంతో హింసా రహిత సమాజం సాధ్యం

- ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్




**అక్షర వేదం/పరకాల:** మంగళవారం ఉదయం 11.30 గం లకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలు బాలికల పై హింసా నివారణకు మండల ప్రభుత్వం శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజంగం మహిళలకు పురుషులకు అన్ని రంగాలలో సమాన హక్కు కల్పించినప్పటికి మహిళలు అనేక రకాలుగా వివక్షకు గురవుతున్నారు అని అన్నారు. మహిళల బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని ముఖ్యంగా లింగ నిర్ధారణ నిషేధం చట్టం, బాల్యవివాహల నిర్మూలణ చట్టం, వరకట్నం నిషేధం చట్టం, గృహ హిమ నుండి మహిళ రక్షణ చట్టం, లైంగిక వేధింపులు నిరోధక చట్టం, పోక్సో మొదలగు చట్టాలపై అవగాహణ కల్పించారు. సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు 100 టోల్ ఫ్రీ షీ టీమ్స్ సంప్రదించాలని అన్నారు. మహిళలు ధైర్యం తో వారి సమస్యలను ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పరిష్కరించుకోవాలని అన్నారు, తల్లి తండ్రులు పిల్లల యోగ క్షేమలపై తప్పని సరిగా దృష్టి సరించాలి ముఖ్యంగా చెడు వ్యాసణాల, మొబైల్ వాడకం పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. డాక్టర్ గణపతి, స్కూల్ అసిట్టంట్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లలకు మహిళలపట్ల గౌరవ భావన కల్పించాలని ముఖ్యంగా మగ పిల్లలకు మహిళలు, ఆడపిల్ల పట్ల ఎలా ప్రవర్తిచాలి అని తల్లితండ్రులు నేర్పించాలి అన్నారు, పాఠశాల స్థాయి లో సర్వోదయ సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీస్ ఏర్పాటు చేసి చైల్డ్ రైట్స్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్స్ తెలియ చేయడం అభినందనీయం అన్నారు. సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మ్యానేజర్ లలిత దేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి ఐకేపీ ద్వారా ఋణలను అందించి మహిళ సాధికారాతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు, మహిళలు ఆర్థికంగా ఎదగడం ద్వారా కుటుంబ స్థాయి లో మరియు సమాజ స్థాయి లో నిర్ణయ అధికారం సాధించవచ్చు అని అన్నారు. సర్వోదయ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి లో మహిళలు మరియు బాలికల పై జరుగుతున్న హింసలు, వివక్ష లను పర్యవేక్షణకు మహిళ సహాయత కమిటీస్ సర్వో దయ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమస్యల్లో ఉన్న మహిళలు కమిటీస్ ద్వారా గ్రామ స్థాయిలో వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమం లో Dr. చైతన్య, సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ పి ఎం ఓ రవీందర్ ఎంపీహెచ్ఎస్ సంపత్, రాజ్య లక్ష్మి, సర్వో దయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, ఎస్ హెచ్ జి లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి...

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపలి

**అక్షర వేదం/తిమ్మాపూర్,మార్చి 4:** తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కొంగుబంగారమైన శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి జాతరకు కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలను నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారని, ఇక్కడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా రథోత్సవం, బండ్లు తిరిగే రోజు ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. **వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే:** నల్లగొండ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.



తిమ్మాపూర్ మండలం రామకష్ణ కాలనీకి చెందిన గొరిటాల సతీష్ వాటర్ ప్లాంట్ ను దేవస్థానానికి బహూకరించారని, భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ అందజేయడం మహత్కార్యమంటూ ధాత సతీష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారు లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గంద్ర శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు గాజుల అంజయ్య,బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం, జినుక శ్రీనివాస్, మార్క మొండయ్య, రొడ్డ సాగర్, పూజారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమెతో నా తొలి ముద్దు ఎప్పటికి మర్చిపోలేను

## - నాగ చైతన్య



హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత -నాగ చైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అంతా భావించారు. కానీ వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగ చైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేసుకున్నారు.విడాకులపై నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కానీ సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు.అయితే వీరి విడాకులపై అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి విమర్శలు చేసుకున్నారు. నాగ చైతన్య మరో అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నారనే సమంత విడాకులు తీసుకుందని ఆమె అభిమానులు ఆరోపించగా, నటనకు దూరంగా ఉండాలని నాగ చైతన్య చెప్పినప్పటికీ సమంత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోనే ఆమె నుంచి విడిపోయారని చైతన్య అభిమానులు వాదించారు. అయితే నాగ చైతన్య శోభిత ధూళిపాళతో ప్రేమ వ్యవహారం నడిపి, ఆమెను వివాహం చేసుకున్నాడు. సమంత మాత్రం సింగిల్‌గానే ఉన్నారు. విడాకులు తీసుకున్న తర్వాత ఇద్దరూ తమ తమ జీవితాల్లో బిజీగా మారిపోయారు. విడాకులు తీసుకున్న తరువాత ఈ జంట నేరుగా కలిసింది లేదు.ఇదిలా ఉంటే గతంలో నాగ చైతన్య మాట్లాడిన వీడియో ఒకటి ఇప్పుడు వైరల్‌గా మారింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య రానా నిర్వహించిన ఓ షోలో పాల్గొన్నారు.ఆ సమయంలో ఆయన తన తొలి ముద్దు అనుభవం గురించి వెల్లడించారు. తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య బయటపెట్టారు."ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది" అని నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓ అభిమాని నాతో మాట్లాడుతూ ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా నాకు మర్చిపోలేని జ్ఞాపకమని నాగ చైతన్య తెలిపారు. ఈ ఇంటర్వ్యూ జరిగే సమయానికి నాగ చైతన్య, సమంత కలసే ఉన్నారు. వీరిద్దరు కలిసి నటించిన మొదటి సినిమా ఏ మాయ చేశావేలోనే ఈ జంట ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఈ మూవీలో చైతూ, సమంత రొమాన్స్ సీన్లు ఉంటాయి.

# అప్పుడు అన్నారు.. ఇప్పుడు అమలు చేశారు



95 ఏళ్ళుగా ఆస్కార్ అవార్డుల్లో ఈ కేటగిరీలనే 'బిగ్ ఫైవ్' భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా 'బిగ్ సెవెన్' ను పరిగణించాలని పేర్కొన్నారు.

సాధారణంగా ఏ సినిమా అవార్డుల్లోనైనా ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే అన్నవే ముందు వరుసను ఆక్రమిస్తూ ఉంటాయి.

అందువల్లే 95 ఏళ్ళుగా ఆస్కార్అవార్డుల్లో ఈ కేటగిరీలనే 'బిగ్ ఫైవ్' భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా 'బిగ్ సెవెన్' ను పరిగణించాలని పేర్కొన్నారు. ఎందుకంటే ఓ సినిమా రూపకల్పనకు ప్రప్రథమంగా కావలసినది కథ, ఆ తరువాత నిర్మాత, ఆ పై దర్శకుడు. వారికి కావలసిన తగిన నటీనటులు, వారి నటనను తెరకెక్కించే సినిమాటోగ్రఫి ప్రేక్షకులను మెప్పించేలా షూట్ చేసిన సినిమాను పొందుపరిచే ఎడిటింగ్ కూడా అత్యంత అవసరమని దిగ్దర్శకులు భావించారు. అప్పటి నుంచీ 'బిగ్ సెవెన్'అనే పదం విశేషంగా వినిపిస్తోంది. అంతకు ముందు 'బిగ్ ఫైవ్'కే పరిమితమైన మాట, గత యేడాది నుండి సినిమాటోగ్రఫి, ఎడిటింగ్ విభాగాలను కూడా జత చేసుకొని 'బిగ్ సెవెన్' మారింది. అంతేకాదు అమెరికాలోని అత్యధికులకు 'నంబర్ సెవెన్' అన్నది లక్కీ నంబర్. దేవుడు సృష్టి ఆరంభంలోనే ఏడు రోజులను నిర్ధారించినందువల్ల 'ఏడు' అన్నది లక్కీ నంబర్ గా భావిస్తారు. అది మతపరమైన విశ్వాసం కాగా, జార్జి మిల్లర్ అనే మానసిక వైద్యనిపుణుడు మనిషి మస్తిష్కం ఏకకాలంలో ఏడు విషయాలను గుర్తు పెట్టుకోగలదని నిర్ధారించారు. అమెరికాలోనే కాకుండా ప్రపంచంలోని అత్యధిక దేశాలలో 'ఏడో' నంబర్ కు ఎంతో ప్రాధాన్యముంది. మన భారతీయులకు కూడా 'సప్త' అన్నది ఎంతో ప్రధానమైనది. అంత ప్రాముఖ్యం ఉన్న ఏడో నంబర్ ఈ సారి ఆస్కార్ అవార్డ్స్ లో 'బిగ్ సెవెన్'గా ఏడు కేటగిరీలను పేర్కొన్నారు. అంతకు ముందు బిగ్ ఫైవ్ గా ప్రాచుర్యంలో ఉన్న "బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ స్క్రీన్ ప్లే"తో పాటు ఈ సారి "బెస్ట్ సినిమాటోగ్రఫి, బెస్ట్ ఎడిటింగ్" ను కూడా కలిపి 'బిగ్ సెవెన్' అంటున్నారు.మరి 97వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో 'బిగ్ సెవెన్'గా నిలచిన విజేతలెవరో చూద్దాం! ఈ సారి బెస్ట్ పిక్చర్ గా షాన్ బేకర్ తెరకెక్కించిన 'అనోరా' చిత్రం నిలచింది. ఆ సినిమా దర్శకుడు షాన్ బేకర్ బెస్ట్ డైరెక్టర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇక అదే చిత్రంలో నటించిన మిక్కీ మేడిసన్ బెస్ట్ యాక్ట్రెస్ గా ఆస్కార్ ను అందుకున్నారు. బెస్ట్ స్క్రీన్ ప్లే (ఒరిజినల్) విభాగంలోనూ 'అనోరా' సినిమా ద్వారా షాన్ బేకర్ నిలిచారు. మరింత విశేషంగా 'అనోరా' సినిమాతోనే షాన్ బేకర్ బెస్ట్ ఎడిటర్ గానూ గెలిచారు. ఇలా 'బిగ్ సెవెన్'లో 'అనోరా' సినిమాయే ఐదు అవార్డులు సొంతం చేసుకోవడం 97వ ఆస్కార్ వేడుకలో ఓ విశేషంగా నిలచింది. ఇక బెస్ట్ యాక్టర్ గా 'ద బ్రూటలిస్ట్'లో నటించిన ఆడ్రియెన్ బ్రాడీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ గా 'ద బ్రూటలిస్ట్'కు పనిచేసిన లోల్ క్రాలే విజేతలుగా నిలిచారు. అయితే బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే విభాగంలో 'కాన్ క్లేవ్' సినిమాద్వారా పీటర్ స్ట్రాఘన్ ఎన్నికయ్యారు.

## అప్పుడు వాల్ట్ డిస్నీ.. ఇప్పుడు షాన్ బేకర్ సరికొత్త రికార్డు

ఎన్ని సినిమా అవార్డులు ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని అలరిస్తున్నా - ఆస్కార్ అవార్డ్స్అం దించే కిక్కే వేరని చెప్పాలా! వరల్డ్ వైడ్ సినీ ఫ్యాన్స్ ను ఈ సారి జరిగిన 97వ ఆస్కార్ వేడుకలు కూడా అలాగే అలరించాయి. ఇందులో చిత్ర విచిత్రాలు జరిగాయి. 13 నామినేషన్స్ పొందిన నాన్- ఇంగ్లిష్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసిన ఫ్రెంచ్ మూవీ 'ఎమిలియా పెరేజ్' కేవలం రెండు అవార్డులతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఈ సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ అంతర్జాతీయ చిత్రం రెండు విభాగాల్లోనూ నామినేషన్స్ పొందింది. అందువల్ల బెస్ట్ ఇంటర్నేషనల్ పిక్చర్ అవార్డును కైవసం చేసుకుంటుందని పలువురు భావించారు. అయితే కేవలం ఉత్తమ సహాయనటి, ఉత్తమ సంగీతం (ఒరిజినల్ సాంగ్)తో సరిపుచ్చుకోవలసి వచ్చింది. ఉత్తమ నటుడు ఆడ్రియెన్ బ్రాడీ తన కెరీర్ లో రెండు సార్లు బెస్ట్ యాక్టర్ గా నామినేషన్ పొందారు. రెండు సార్లూ విజేతగా నిలవడం విశేషం! ఇక 'అనోరా' సినిమాతో బెస్ట్ డైరెక్టర్ గా నిలచిన షాన్ బేకర్ ఓ సరికొత్త రికార్డును సృష్టించారు.షాన్ బేకర్ తన కెరీర్ లో మొట్టమొదటిసారి 'అనోరా' చిత్రంతో నాలుగు అకాడమీ నామినేషన్స్ సంపాదించారు. ఆ నాలుగు అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం! అంతేకాదు ఆస్కార్ అవార్డుల వేడుకలో ఒకేసారి ఒకే సినిమాతో నాలుగు అవార్డులు దక్కించుకున్న ఏకైక వ్యక్తిగానూ నిలిచారు షాన్ బేకర్. 'అనోరా' సినిమా ద్వారా బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే రైటర్, బెస్ట్ ఎడిటర్ అవార్డులను షాన్ సొంతం చేసుకున్నారు. గతంలో వాల్ట్ డిస్నీ 1953 సంవత్సరంలో ఒకే వేడుకలో నాలుగు అవార్డులు సొంతం చేసుకున్నారు. అయితే వాల్ట్ వేర్వేరు సినిమాల ద్వారా నాలుగు ఆస్కార్లు అందుకోవడం గమనార్హం! అప్పట్లో బెస్ట్ యానిమేషన్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్, బెస్ట్ టూ రీల్ షార్ట్ - విభాగాల్లో వాల్ట్ డిస్నీ నాలుగు ఆస్కార్లను సొంతం చేసుకున్నారు.



షాన్ బేకర్ ఒకే సినిమా 'అనోరా'తోనే అందునా నాలుగు ప్రధాన విభాగాల్లో విజేతగా నిలవడమన్నది విశేషాలకే విశేషం! అలా 97వ ఆస్కార్ వేడుకల్లో షాన్ బేకర్ ఓ అరుదైన చరిత్రను లిఖించారు.

# నటీనటుల తీరు మారకపోతే.. ఎలా సరిచేయాలో తెలుసు..



నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటకలోని మండ్యాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ ఫైర్ అయ్యారు, ఆమె తీరును విమర్శిస్తూ తాజాగా జరిగిన ప్రెస్‌మీట్‌లో పలు వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆమె అంగీకరించలేదని ఆరోపించారు. ఆమెకు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. కెరీర్‌ను ఇచ్చిన ఇండస్ట్రీని గౌరవించడం ఆమె తెలుసుకోవాలని ఆయన అన్నారు. "కిరిక్ పార్టీ' సినిమాతో కెరీర్ ప్రారంభించారు నటి రష్మిక. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని కోరుతూ గతేడాది మేము ఎన్నోసార్లు ఆమెను సంప్రదించాం. ఆమె రానని.. కర్ణాటక వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. అంతేకాకుండా, మా ఇల్లు హైదరాబాద్‌లో ఉంది. కర్ణాటక ఎక్కడో నాకు తెలియదు అన్నట్లు ఆమె మాట్లాడింది. నాకు తెలిసిన మరి కొంత మంది కూడా సుమారు పది సార్లు ఆమెను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. కానీ ఆమె మాత్రం సుముఖత వ్యక్తం చేయలేదు. కన్నడ చిత్ర పరిశ్రమ భాష పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తున్నారు. ఆమెకు సరైన పాఠం నేర్పించాల్సిన అవసరం లేదా?" అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.బెంగళూరు వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. "నటీనటులు దర్శక నిర్మాతలు ఒకే తాటి మీదకు రావాలి. రాష్ట్రంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలి. అలా కానిపక్షంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం వల్ల ప్రయోజనం ఏమిటి? సినిమా పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు కూడా ఎంతో అవసరం అని అందరూ గుర్తుంచుకోవాలి" అని వ్యాఖ్యలు చేశారు. నటీనటుల తీరు మారకపోతే వారిని ఏ విధంగా సరిచేయాలో కూడా తనకు ముఖ్యమంత్రి.

# గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేశ్.. పెళ్లైన మూడు నెలలకే





హీరోయిన్ కీర్తి సురేశ్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనీనే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేశ్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్.పెళ్లికి కొద్ది రోజుల ముందు కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనీతో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది.మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేశ్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేశ్, తర్వాత తన భర్త ఆంటోనీ సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేశ్ భర్తకు లిప్ లాక్ ఇచ్చింది."స్మగ్లర్లు, దేశద్రోహులు హీరోలా?: వెంకయ్యనాయుడు"పెళ్లైన వెంటనే 'బేబీ జాన్' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ సినిమాతో కీర్తి సురేశ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో బాలీవుడ్ ఎంట్రీ కీర్తికి నిరాశనే మిగిల్చింది. ఇక 'బేబీ జాన్' ప్రమోషన్స్ అనంతరం కీర్తి తన భర్తతో కలిసి హానీమూన్‌కు వెళ్లింది. దీనికి సంబంధించిన ఫొటోలను కీర్తి సురేశ్ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. హానీమూన్ పీరియడ్ పూర్తి కాగానే తన తర్వాత సినిమాలపై కీర్తి ఫోకస్ పెట్టింది.కీర్తి సురేశ్ ప్రస్తుతం రివాల్వర్ రీటా,కన్నివేది, సినిమాలు చేస్తోంది. తాజాగా కీర్తి అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. తన తర్వాత సినిమాకు ఈ భామ ఓకే చెప్పింది. కోలీవుడ్ యంగ్ హీరో అశోక్ సెల్వన్‌కు జంటగా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## మికా సింగ్‌కు బిపాసా కౌంటర్.. వార్ తగ్గలేదు..



బాలీవుడ్ నటి బిపాసా బసు ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్‌పై సింగర్ మికా సింగ్ ఇప్పటికే ఎన్నోసార్లు కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే! ఈ దంపతుల వల్ల తాను ఆర్థికంగా ఎంతో నష్టపోయానని పలు ఇంటర్వ్యూల్లో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన మరోసారి బిపాసాపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బిపాసా బసు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. విషపూరితమైన వ్యక్తులకు దూరంగా ఉండాలని ఆమె పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. "విషపూరితమైన స్వభావం కలిగిన వ్యక్తులు అల్లర్లు సృష్టిస్తారు. తప్పు ఏదైనా సరే నిందలు మాత్రం ఎదుటి వ్యక్తుల మీదే వేస్తారు. వారు చేసిన తప్పులకు బాధ్యత మాత్రం వహించరు. అలాంటి వ్యక్తులకు ఎప్పుడూ దూరంగా ఉండాలి. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి" అని రాసి ఉన్న ఒక సందేశాత్మక పోస్ట్‌ను బిపాసా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేశారు. సింగర్ మికా సింగ్ కోసమే ఆమె ఈ కౌంటర్ ఇచ్చారని నెటిజన్లు భావిస్తున్నారు.వీరి మధ్య గొడవేంటంటే..బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్ నటించిన 'డేంజరస్' వెబ్ సిరీస్‌కు మికా సింగ్ నిర్మాతగా వ్యవహరించారు. ఆ సిరీస్ షూట్ కోసం లండన్‌కు వెళ్లినప్పుడు బిపాసా దంపతులు నాటకాలు ఆడారని, షూట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించేవారు కాదని ఆయన ఆరోపించారు. వారి వల్లనే రూ.4 కోట్ల బడ్జెట్ కాస్త రూ.14 కోట్లు అయిందన్నారు. వారి ప్రవర్తన చూశాక నిర్మాతగా మారినందుకు ఎంతో బాధపడ్డానని మికా సింగ్ చెప్పారు. వాళ్లు నాకు చేసిన అన్యాయం పోయింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఎన్టీఆర్ 'డ్రాగన్' అంచనాలు మీ ఇష్టం..




ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో 3000 మంది ఆర్టిస్ట్‌లతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు."ఇంటర్‌నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంతైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమాయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ నటించనుంది.